AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.07/2023/SP/TS** **Date: 11-02-2023**

# "శివోహం"

**(మహాశివరాత్రి సందర్భముగా దేశవ్యాప్తముగా 12 గంటల అఖండ రుద్రపారాయణము)**

**(ఫిబ్రవరి 18, 2023 ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు)**

జిల్లా అధ్యక్షులు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు,

ఆత్మీయ సాయిరాం!

స్వామి వారి దివ్య మార్గదర్శకాలకు అనుగుణంగా, ప్రశాంతి నిలయంలో అనుసరిస్తున్న మాదిరి శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, భారత దేశం ద్వారా నిర్వహిస్తున్న వేదాధ్యయన ఉద్యమం రోజు రోజుకు బలోపేతం అవడం మనందరికీ తెలిసినదే.

ఈ ప్రక్రియలో స్వరబద్ధ ఉచ్చారణ, అర్థం పై దృష్టి పెట్టడం ద్వారా భగవానుని అనుగ్రహం పొంది, స్వీయ పరివర్తన దిశగా పయనించడం ప్రధానం.

ఈ మహాశివరాత్రి పర్వదినమున లోక కల్యాణార్థం ***ఫిబ్రవరి 18, 2023 ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు*** "శివోహం" అన్న పేరుతో సామూహిక రుద్రపారాయణం చేయుటకు సంకల్పించనైనది. కనుక, ప్రతి సమితి మరియు వీలున్న భజన మండలిలలో పారాయణం చేయవలసియున్నది.

కేవలం పారాయణం మాత్రమే నిర్వహించవలెను, ఎలాంటి పూజలు, హోమాది కార్యక్రమాలు నిర్వహించరాదు. సాయంకాలం 6 గంటలకు యథావిధిగా శివరాత్రి అఖండ భజన ప్రారంభించి, భక్తి శ్రద్ధలతో కొనసాగించవలెను.

అఖండ పారాయణంలో పాల్గొను స్త్రీలు చీరలు ( వీలైతే నీలం రంగు), పురుషులు తెల్లటి దుస్తులు ధరించవలెను. ధోవతి, అంగ వస్త్రం ధరించే పురుషులు పూర్తి శరీరాన్ని కప్పుకొనేలా తగు జాగ్రత్తలు తప్పకుండా తీసుకోవాలి.

**గమనిక** :

1) అన్ని సమితి / భజన మండలీలలో విశ్వశాంతిని ఆకాంక్షిస్తూ నిర్వహింప తలపెట్టిన ఈ పవిత్ర రుద్రపారాయణం కార్యక్రమాన్ని ఉ.గం.6.00ల నుండి సా.గం.6.00ల వరకు నిర్వహించేలా జిల్లా / కార్య నిర్వాహక అధ్యక్షులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మనవి.
2) 12 గంటలు రుద్రపారాయణం చేయలేనివారు వీలైనన్ని గంటలు అనగా 6 గంటలు, 3 గంటలు లేదా కనీసం 2 గంటలు చేయవచ్చు.
3) సాయంకాలము 6.00 గంటల నుండి మరుసటి దినము ఉ.6.00 గంటల వరకు ఎంతో ప్రాముఖ్యతగల "శివరాత్రి అఖండ భజన" అన్ని సమితి / భజనమండలీలలో భక్తి శ్రద్ధలతో తప్పక నిర్వహించుకోవాలని మనవి.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు